

ఫ్రైడే

కొన్ని రోజులుగా భానుడు నిప్పులు కక్కుతున్నాడు. సూర్య ప్రతాపానికి ఉదయం 8గంటలకే ఇంటి నుంచి కాలు బయట పెట్టలేని పరిస్థితి నెల కొంది. 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండ తీవ్రతకు మధ్యాహ్న వేళ రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావడం లేదు. పనుల నిమిత్తం బయటకు వస్తే సూర్య తాపాన్ని తీర్చుకోవడానికి చల్లని పానీయాలను తాగుతున్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఇళ్లలో ఉక్కబోతకు తట్టుకోలేక పిల్లలు, పెద్దలు అల్లాడిపోతున్నారు. ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు లేకుండా ఉండలేకపోతున్నారు. శుక్రవారం కూడా జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రత 42.4 డిగ్రీలు, కనిష్టంగా 22.7 డిగ్రీలు నమోదైంది.

- ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, రంగారెడ్డి జిల్లా


నిర్మానుష్యంగా షాద్‌నగర్‌లోని ప్రధాన రహదారి


షాబాద్ : ఎండకు గొడుగు పట్టుకొని..


శంకర్‌పల్లిలో గొడుగు నీడన పూల వ్యాపారం


చేవెళ్ల : ఎండలో కీరదోస అమ్ముతూ..


ఎండ తీవ్రతకు నెత్తిన టవల్‌తో..


చేవెళ్ల ప్రధాన రహదారిలో కొబ్బరి బొండాలు తాగుతూ..


తుక్కుగూడలో చెట్టు నీడన చేరిన గేదెలు

ఉగ్రవాదాన్ని అరికట్టడంలో
కేంద్రం విఫలం

సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య


మాట్లాడుతున్న పాలమాకుల జంగయ్య

షాబాద్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి) ఉగ్రవాదాన్ని అణిచివేతలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని కుర్వగూడ, మన్‌మర్రి గ్రామాల్లో పార్టీ గ్రామశాఖ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పహల్గాం ఉగ్రదాడిలో 29 మంది భారతీయులు మృతి చెందడం తీవ్ర దిగ్ర్భాంతిని కలిగించిందని, ఈ దాడిని సీపీఐ తీవ్రంగా ఖండించిందన్నారు. ఉగ్రవాదాన్ని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ఉగ్రవాద సంస్థల కదలికలను పసిగట్టడంలో కేంద్ర నిఘా వర్గాలు విఫలమయ్యాయన్నారు. ప్రతీసారి ఉగ్రదాడులు ఎన్నికలకు ముందే జరగడంపై సమగ్ర విచారణ జరగాలన్నారు. ఉగ్రవాదులు జరిపిన దాడిలో హిందువులు, క్రిష్టియన్లు, ముస్లింలు ప్రాణాలు కోల్పోయారని, కానీ ఇది హిందువులపై జరిగిన దాడిగా చిత్రీకరించి రాజకీయ పబ్బం గడుపుకోవాలని బీజేపీ నాయకులు చూడడం బాధాకరమన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి నక్కలి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మన్‌మర్రి గ్రామశాఖ కార్యదర్శిగా గడ్డమీద వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా వెంకటేష్, కోశాధికారిగా నాగేష్, కమిటీ సభ్యులుగా బాలమణి, లక్ష్మమ్మ, కుర్వగూడ గ్రామశాఖ కార్యదర్శిగా శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా రాజు, సభ్యులుగా శంకరయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆయిల్ పామ్ సాగుతో
అధిక లాభాలు

హార్టికల్చర్ అధికారి హిమబిందు


మాట్లాడుతున్న హిమబిందు

కేశంపేట, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని హార్టికల్చర్ అధికారి హిమబిందు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్వాల రైతువేదికలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పామాయిల్ తోటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పామాయిల్ సాగుకు ప్రభుత్వం ఆర్థిక సాయం తోపాటు రాయితీపై డ్రిప్ అందిస్తుందని తెలిపారు. ఈ పంటకు చీడ పీడల బాధ కూడా ఉండదని తెలిపారు. కూలీల అవసరం లేకుండా సాగు చేసుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఆయిల్‌పామ్ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్ రావు, ఏఈవోలు వినయ్, సుధ, నిఖిల్, రాజేశ్వరి, ప్రశాంత్, ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్, అసిస్టెంట్ అంజనేయులు పాల్గొన్నారు.



మట్టిరోడ్డుతో నరకయాతన

8


- బీటీ వేయకుండా వదిలేసిన వైనం
- పట్టించుకోని పాలకులు, అధికారులు

అడ్మిషన్ల వేటలో కార్పొరేట్

ప్రైవేట్ జూనియర్ కాలేజీల్లో సీట్ల దందా

మా కాలేజీ మిగతా వాటికంటే ఉత్తమమైనది... మా కళాశాలలో చదివిన విద్యార్థులు ఐఐటీ, మెయిన్స్, జేఈఈ, నీట్‌లో పక్కా ర్యాంకులు సాధిస్తారు... మా విద్యా సంస్థలో వెల్ ఫ్యాకల్టీతో బోధన చేయిస్తాం.. హాస్టల్‌లో ఏసీ, సెమీ ఏసీ, రుచికరమైన భోజనం అందిస్తాం అంటూ కార్పొరేట్ కాలేజీలు అడ్మిషన్ల వేట కొనసాగిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల బలహీనతను క్యాష్ చేసుకుంటూ ముందస్తు అడ్మిషన్ల కోసం ఫీజులు కట్టించుకుంటున్నారు. ఇంటర్ బోర్డు అడ్మిషన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాతే ప్రవేశాలు కల్పించాలనే నిబంధనలున్నప్పటికీ కార్పొరేట్ విద్యా సంస్థలు అవేవి పట్టించుకోవడం లేదు. ఇప్పటికే చాలా కాలేజీల్లో యాభై శాతం అడ్మిషన్లు పూర్తవుతున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- ముందస్తు అడ్మిషన్లకు తెరలేపిన యాజమాన్యాలు
- 'పది' ఫలితాలు రాకముందే సీట్ల బుకింగ్
- ఫీజులో రాయితీ అంటూ భారీగా దోపిడీ
- ఇప్పటికే కొన్ని కాలేజీల్లో పూర్తయిన అడ్మిషన్లు
- పట్టించుకోని ఇంటర్ బోర్డు అధికారులు



రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కార్పొరేట్ కాలేజీలు సీట్లు అయిపోతున్నాయంటూ కృత్రిమ డిమాండ్ సృష్టించి సొమ్ము చేసుకుంటున్నాయి. అడ్వాన్స్ బుకింగ్ పేరుతో సీట్ల దందాను కొనసాగిస్తున్నాయి. విద్యార్థుల అడ్రస్‌లు సేకరించిన యాజమాన్యాలు ఏజెంట్లను రంగంలోకి దింపాయి. వారు ఇళ్లకు చేరుకుని ఫలానా కళాశాలలో చేర్పిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని తల్లిదండ్రులను నమ్మిస్తున్నారు. కొందరు ఫోన్లు చేసి మరీ అడ్మిషన్ల వేట కొనసాగిస్తున్నారు. ఇప్పటికే చాలా కాలేజీల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్వాన్సులు కట్టించుకున్నారు.

బ్యాచ్‌ల పేరిట దోపిడీ

కార్పొరేట్ కాలేజీలకు సంబంధించి ఒక్కో బ్రాంచ్‌లో ఒక్కో ధర ఉంటుంది. ఇంజనీరింగ్, మెడిసిన్ కోసం ప్రిపేర్ చేసేందుకు రకరకాల పేర్లతో బ్యాచ్‌లను తయారు చేసి బోధిస్తారు. ఫలానా బ్రాంచ్‌లో చదివిస్తే ఎంపీసీ పిల్లలకు జేఈఈ పక్కా వస్తుందని, ఫలానా బ్రాంచ్‌లో చదివిస్తే మెడిసిన్ సీట్ తప్పక వచ్చి తీరుతుందని నమ్మిస్తూ ఏటా అడ్మిషన్లు బుక్ చేసుకుంటున్నారు. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి నగర శివారులోని కాలేజీల్లో ఇప్పటికే ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్లు పూర్తవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇప్పుడు ప్రవేశాలు తీసుకుంటేనే ఫీజు రాయితీ ఇస్తాం.. తర్వాత

మిగతా 8వ పేజీలో...

సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తే చర్యలు

"వేసవి సెలవుల్లో ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, కార్పొరేట్ సంస్థలతో సహా అన్ని ఇంటర్మీడియట్ కళాశాలలు తరగతులు నిర్వహిస్తే చర్యలు తప్పవు. ఇప్పటికే కళాశాలల యాజమాన్యాలకు క్లాసులు నిర్వహించరాదని, అడ్మిషన్లు తీసుకోవద్దని ఆదేశించాం. వేసవి సెలవుల షెడ్యూల్‌ను విద్యా సంస్థలు కచ్చితంగా పాటించాలి. వేసవి సెలవుల తర్వాత కళాశాలలు పునఃప్రారంభం అయ్యాకే అడ్మిషన్లు తీసుకోవాలి. ప్రస్తుతం అడ్మిషన్లు తీసుకుని ఆన్‌లైన్ క్లాసులు తీసుకుంటే చర్యలు తప్పవు."

- వెంక్యానాయక్, డీఐఈవో

'భూ భారతి'తో
రైతులకు మేలు


కలెక్టర్ నారాయణ రెడ్డి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

ఆమనగల్లు, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): భూ భారతి చట్టంతో రైతులకు మేలు చేకూరుతుందని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లులోని శ్రీ లక్ష్మీగార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన చట్టానికి సంబంధించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం మాట్లాడుతూ.. జూన్ నెల నుంచి రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి పరిష్కరిస్తామన్నారు. ఆధార్ లాగే భూధార్ కార్డు అందజేసి భూములకు పటిష్టంగా యాజమాన్య హక్కులు కల్పిస్తామన్నారు. ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఓ పరిపాలన అధికారిని నియమించడంతో పాటు సర్వేయర్ల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందని కలెక్టర్ వెల్లడించారు. కొత్త చట్టంలోని మార్గదర్శకాలతో భూ కబ్జాలకు అవకాశం ఉండదని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు చాలావరకు తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించబడుతాయన్నారు. ఈ సందర్భంగా నిషేధిత జాబితా నుంచి రైతుల పట్టాభూములు తొలగించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సదస్సులో మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ్మ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, తహసీల్దార్ లలిత, ఎంపీడీవో మాధురి, ఏడీఏ శోభారాణి, ఏవో అరుణకుమారి, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, యాట నర్సింహ్మ, రాంపాల్ నాయక్, దుర్గయ్య, నిట్ట నారాయణ, దోనాదుల సత్యం, మిట్టపల్లి అంజయ్య, వస్పుల శ్రీశైలం, తాళ్ల రవీందర్, చెన్నకేశవులు, సంతప్‌కుమార్, కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

మాడ్గుల : మాడ్గుల మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. సమావేశంలో పాల్గొన్న రైతులకు నూతన చట్టంపై కలెక్టర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూదిని రాంరెడ్డి, కిషన్‌రెడ్డి, సూదిని కొండల్‌రెడ్డి, సూదిని శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహా, కాట్ల యాదయ్యగౌడ్, అన్నెపాక జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన



ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంజులాదేవి ప్రారంభించారు. మలేరియా సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు షైమూనా బేగం, నాగార్జున, విజయ, ఎంపీహెచ్ఈవో తిరుపతిరెడ్డి, వైద్య సిబ్బంది వేణు, నాగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి)

నిరసన



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ శుక్రవారం ముస్లింలు జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నరమేధానికి పాల్పడిన ఉగ్రవాదులను ఉరితీయాలంటూ ర్యాలీలు నిర్వహించారు. హిందుస్తాన్ జిందాబాద్... పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపం ప్రకటించారు. శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలోని వివిధ బస్తీల మీదుగా ముస్లింలు ర్యాలీ నిర్వహించారు.

శంషాబాద్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి)

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన నాయకులు



ఆమనగల్లు, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున జనం తరలివచ్చేలా చూడాలని ఆదేశించినట్లు వారు పేర్కొన్నారు. నాయకులు గోపాల్‌నాయక్, వెంకట్‌రెడ్డి, వంశి, గణేశ్, తదితరులు ఉన్నారు.

అడుగుకో గుంత.. ఆదమరిస్తే తంటా

పెద్దేముల్ రోడ్లపై నిత్యం ప్రమాదాలు

పట్టించుకోని అధికారులు

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



పెద్దేముల్ మండలం ఖానాపూర్ గేటు సమీపంలోని వాడుకవద్ద గుంతల కారణంగా ఢీకొన్న తతకార్లు

పెద్దేముల్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): రోడ్లపై గుంతలు వాహనదారుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి.తత పెద్దేముల్ మండలంలో రోడ్లపై ప్రయాణం చేయాలంటేనే అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ముందుకు సాగుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంతలు పడ్డ రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు.

ప్యాచ్ వర్క్‌లపై పట్టింపేది?

మండల పరిధిలోని రోడ్లపై పడిన గుంతలకు ప్యాచ్‌వర్క్ చేయడం లేదు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. తాండూరు-హైదరాబాద్ రోడ్డులో పెద్దేముల్ మండలంలోని కందనెల్లి శివారు నుంచి మన్‌సాన్‌పల్లి శివారు వరకు గుంతలు పడడంతో వాహనదారులు నరకం చూస్తున్నారు. ఖానాపూర్ గేటు సమీపంలో రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. ఇక్కడ అడుగడుగునా పడిన గుంతలతో నానా ఇబ్బందులు పడుతున్నారు. వాటిని తప్పించే క్రమంలో వాహనదారులు అదుపుతప్పి కిందపడి గాయాలపాలవుతున్నారు. ఇటీవల గుంతలను తప్పించబోయి ఇద్దరు ద్విచక్రవాహనదారులు ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్ నుంచి తాండూరులో ఒక వేడుకకు హాజరుకావడానికి కారులో వస్తున్న యువకులు గుంతలను తప్పించే క్రమంలో కారుపల్టీలు కొట్టడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

రెండు కార్లు ఢీ

ఈ రోడ్డుపై శుక్రవారం రెండు కార్లు ఢీకొన్నాయి. ముందర వెళ్తున్న కారు డ్రైవర్ గుంత వద్ద సడెన్ బ్రేకు వేశాడు. దీంతో వెనకాల వస్తున్న కారు ముందు ఉన్న కారును బలంగా ఢీకొట్టింది. ఈప్రమాదంలో పలువురు గాయలతో బయటపడ్డారు. కార్లు రెండు చాలావరకు దెబ్బతిన్నాయి. గుంతలు పడ్డచోట మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి



మాట్లాడుతున్న ఎఫ్ఎంఈ విభాగాధిపతి కిరణ్మయి

మేడ్చల్ టౌన్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ఎఫ్ఎంఈ విభాగాధిపతి కిరణ్మయి అన్నారు. శుక్రవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడ నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఎకోటెక్ పేరిట పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతి సమతుల్యాన్ని కాపాడుకోవాలంటే పర్యావరణాన్ని దెబ్బతీయొద్దన్నారు. సాంకేతిక రంగంలో అభివృద్ధిని సాధిస్తూనే ప్రకృతిని కాపాడుకోవాలన్నారు. భవిష్యత్తులో స్మార్ట్ వ్యవసాయం, క్లీన్ టెక్నాలజీలు ప్రకృతి పర్యావరణ రక్షణలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి, త్రిలోక్‌రెడ్డి ప్రిన్సిపాల్ లోకనాథం, వైస్‌ప్రిన్సిపాల్ పురుషోత్తం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి

» షాద్‌నగర్‌ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


జూనియర్ కళాశాల రెండో ఫ్లోర్ స్లాబ్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి చరిత్రలో నిలిచేవిధంగా అన్ని సౌకర్యాలతో జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. దాతల సహకారంతో నిర్మిస్తున్న షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం రెండో అంతస్తు స్లాబ్ పనులను, గ్రౌండ్‌ఫ్లోర్ గదుల నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపు రూ.15 కోట్లతో నిర్మిస్తున్న భవనానికి దాతలు సహకరిస్తున్నారని, అవసరమైతే తన సొంత డబ్బును కూడా ఖర్చుచేసి నిర్మాణ పనులను పూర్తి చేస్తానని తెలిపారు. భవన నిర్మాణానికి సహకారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్న చెంది తిరుపతిరెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్‌ను అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, రఘునాయక్, అగ్గనూరి బస్వం, సుదర్శన్‌గౌడ్, జంగ నర్సిహ్మాయాదవ్, చలివేంద్రం రాజు, శ్రీశైలంగౌడ్, అందె మోహన్, ఖదీర్, కావలి శ్రీశైలం, ముబారక్, నడికూడ యాదగిరి, రాయికల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రజతోత్సవ వేళ.. బీఆర్ఎస్‌లో రగడ

» సమన్వయ కమిటీ సమావేశంలో నాయకుల ఆగ్రహ జ్వాలలు

» పార్టీ గీత దాటితే చర్యలు తప్పవు: మాజీ ఎమ్మెల్యే

కడ్తాల్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల వేళ నాయకుల మధ్య రగడ జరిగింది. మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ నివాసంలో గురువారం రాత్రి మండల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొందరు నేతలు అసంతృప్తి, ఆగ్రహాలు వెళ్లగక్కారు. డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌ను ఉద్దేశించి మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాట్లాడుతూ ఇటీవల హరీశ్‌రావు పర్యటన సందర్భంగా ఇతర పార్టీలతో చేతులు కలిపి పార్టీకి నష్టం చేశారని వ్యాఖ్యానించారు. అందుకు గంప వెంకటేశ్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. పార్టీ కోసం తన ఆస్తులు అమ్ముకున్నానన్నారు. ఎవరికోసం ఆస్తులు అమ్ముకున్నావంటూ ఆనంద్ ప్రశ్నించడంతో మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ జోక్యం చేసుకొని వెంకటేశ్‌పై మండిపడ్డారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ కడ్తాల మండలంలో జోక్యం చేసుకోవడమేమిటని దశరథ్, ఆనంద్ అభ్యంతరం తెలిపారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి నేతల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. దూషణలు తీవ్రమవుతున్న సమయంలో మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి జోక్యం చేసుకొని శాంతింపజేశారు. పార్టీ గీత దాటి నష్టం చేస్తే చర్యలు తప్పవని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నేతలను హెచ్చరించారు. అందరు సమన్వయంతో ముందుకు సాగి రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు.

రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

» ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో శుక్రవారం జై బాపు.. జైభీం.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భట్టు కిషన్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జంగయ్య, విజయ పాలసేకరణ కేంద్రం చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, సూదిని కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ రైతులకు బోరుమోటార్లు మంజూరు

మాడ్గుల, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): మాడ్గుల మండలంలోని కొర్రతండా, కాంత్రాంతండా, గుడితండాకు చెందిన ఎస్టీ రైతులు 55 మందికి రూ.80వేల విలువ గల బోరుమోటర్లను శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అందజేశారు. 2023లో మంజూరైన వీటిని వాసవి ఫంక్షన్‌హాల్‌లో అందజేశారు. మాడ్గుల వైస్ ఎంపీపీ శంకర్‌నాయక్ కృషితో రైతులకు బోరు మోటర్లు అందించినట్లు తెలిపారు.

ఏఎంసీ చైర్మన్‌కు కలెక్టర్ సన్మానం

ఆమనగల్లు, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతానర్సింహను కలెక్టర్ నారాయణరెడ్డి సన్మానించారు. పట్టణంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు హాజరైన కలెక్టర్ మార్కెట్‌కు ఇటీవల చైర్‌పర్సన్‌గా నియమితులైన విషయం తెలుసుకొని గీతను సత్కరించి అభినందించారు. రైతుల సమస్యల పరిష్కారానికి మార్కెట్‌యార్డ్ అభివృద్ధికి, ఆదాయం పెంపునకు చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ లలిత, మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్, ఎంపీడీవో మాధురి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్, ఎస్ఐ వెంకటేశ్, మాజీ వైస్ఎంపీపీ నిట్ట నారాయణ, నాయకులు యాటనర్సింహ, జగన్, శ్రీకాంత్, శ్రీశైలం, అంజయ్య, పరీద్, తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

» మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా ఏదులాబాద్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రమించి లబ్ధి పొందాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా చూడాలన్నారు. ఆయనవెంట పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్.సుగుణాబాయి, ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ డీఎస్ రజిని, మండల వ్యవసాయ అధికారి ఎంఏ బాసిత్, తదితరులు ఉన్నారు.

పరిగిలో హిజ్రాల హల్‌చల్

» దొంగ హిజ్రాలను చితకబాదిన అసలైన వారు

పరిగి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): పరిగి పట్టణంలో హిజ్రాలు హల్‌చల్ చేశారు. హిజ్రాలు, హిజ్రాల వేషాధారణతో వచ్చిన వ్యక్తుల మధ్య తలెత్తిన వివాదం ఘర్షణకు దారితీసింది. నడీ రోడ్డుపై ఒకరినొకరు తోసుకుంటూ కొట్టుకున్నారు. శుక్రవారం జరిగిన ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే.. రంగారెడ్డి జిల్లా కొందర్గు మండలం పులుసుమామిడి గ్రామానికి చెందిన నర్సింహులు, యాదయ్య కష్టపడకుండా డబ్బులు సంపాదించాలనే ఆశతో హిజ్రాల వలే చీర కట్టుకొని కొంతకాలంగా పరిగి పట్టణంలో తిరుగుతూ డబ్బులు వసూలు చేస్తున్నారు. పరిగిలో ఉంటున్న కొందరు హిజ్రాలు బహిర్‌పేట్ చౌరస్తాలో నకిలీ హిజ్రాలను గమనించి పట్టుకున్నారు. నడీ రోడ్డుపై వెంట్రుకలు పట్టుకొని ఒకరికొకరు తోసుకుంటూ కొట్టుకున్నారు. అనంతరం హిజ్రాల వేషధారణలో ఉన్న ఇద్దరిని ఆటోలో పట్టణ శివారులోకి తీసుకెళ్లారు. అక్కడ బట్టలు విప్పించి నిలదీశారు. దీంతో ఆ ఇద్దరు తమది తప్పేనని, భార్యా, పిల్లలు ఉన్నారని, మరోసారి ఇలా చేయమని చెప్పడంతో వారిని హిజ్రాలు వదిలేశారు. ఈ తతంగాన్ని కొందరు వ్యక్తులు వీడియో తీసి సోషల్ మిడియాలో పెట్టడంతో వైరల్‌గా మారింది.

రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

షాబాద్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం షాబాద్‌లో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో వరంగల్‌లో నిర్వహించే బహిరంగ సభకు షాబాద్ మండలం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, కార్యదర్శి శ్రీరాంరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, నాయకులు వెంకట్‌యాదవ్, చాంద్‌పాషా పాల్గొన్నారు.

ఉప్పెనలా తరలిరావాలి

కడ్తాల్: బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు బీఆర్ఎస్ నేతలు, గిరిజనులు ఉప్పెనలా తరలిరావాలని మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు. మండలంలోని పోచమ్మ గడ్డ తండాలో శుక్రవారం బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతంపై సన్నాహక సమావేశం నిర్వహించి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

పీహెచ్‌సీలకు వీల్‌చైర్లు అందజేత

రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ ప్రతినిధులు 10 వీల్‌చైర్స్‌ను అందించారు. జిల్లాలోని సరూర్‌నగగర్, శేరిలింగంపల్లి, బాలాపూర్, మొయినాబాద్, నార్సింగిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రెండు చొప్పున వీటిని అందించారు. ఈ వీల్ చైర్లను జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు, ఏవో మొహ్మద్ షఫియోద్దీన్ రోటరీ క్లబ్ ప్రతినిధులచే అందుకున్నారు. వీటిని పీహెచ్‌సీలకు అందజేయనున్నట్లు జిల్లా వైద్యాధికారి తెలిపారు.

ఇంటర్ ఫెయిల్.. విద్యార్థి ఆత్మహత్య

» ఫస్టియర్‌లో 90 శాతం మార్కులు

» సెకండియర్‌లో మూడు సబ్జెక్టులు ఫెయిల్


భూషి జస్వంత్(ఫైల్)

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ఇంటర్‌లో ఫెయిల్ కావడంతో ఓ విద్యార్థి తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మేడ్చల్ జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ రాజువర్మ తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా కేంద్రం హనుమాన్‌వాడకు చెందిన భూషి వెంకటేశ్ కుమారుడు జస్వంత్(17) పోచారం మున్సిపాలిటీ, అన్నోజిగూడలోని నారాయణ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాల్లో 90శాతం మార్కులు రాగా, ద్వితీయ సంవత్సరంలో మూడు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన జస్వంత్ కళాశాలలో 24వ తేదీన గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన సిబ్బంది చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. జస్వంత్ చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మూడు సబ్జెక్టుల్లో ఫెయిల్ కావడం వల్ల తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని జస్వంత్ తండ్రి వెంకటేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోదీ సర్కార్

» కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హర్షలత చౌదరి


రామచంద్రగూడలో ప్రతిజ్ఞ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మహేశ్వరం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): దేశంలో ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి హర్షలతచౌదరి ఆరోపించారు. కాంగ్రెస్ తలపెట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని రామచంద్రగూడ, పెండ్యాల, మన్‌సాన్‌పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీహెచ్.యాదయ్య, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గం అధ్యక్షుడు నడికూడ శివ, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కాకి ఈశ్వర్, అల్లెకు మార్, యాదయ్య, ఎన్.రాజునాయక్, లాజర్, సుభాష్, ప్రవీణ్, నవీన్, రాజు, దర్శన్, మల్లేష్ పాల్గొన్నారు.

ఉగ్రదాడి మృతులకు నివాళి


కలెక్టరేట్ వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

మేడ్చల్ ప్రతినిధి, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): పెహల్గాం ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికి శుక్రవారం మేడ్చల్ - మల్కాజిగిరి కలెక్టరేట్ వద్ద జిల్లా తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండించారు. వారి ఆత్మకు శాంతి చేకూరేలా రెండు నిముషాల మౌనం పాటించారు. కార్యక్రమంలో టీజీఈ చైర్మన్ రవిప్రకాశ్, జనరల్ సెక్రటరీ వినోద్‌కుమార్, వివిధ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు, కలెక్టరేట్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

వీబీఐటీలో విద్యార్థినుల ఆందోళన

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): తమకు తెలియకుండా ఫొటోలు, వీడియోలు తీసి కళాశాల యాజమాన్యానికి పంపించారని శుక్రవారం విజ్ఞాన భారతి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు ఆందోళనకు దిగారు. రాత్రి హాస్టల్ భోజనంలో పురుగులు వచ్చాయని ఆరోపిస్తూ విద్యార్థులు గురువారం వార్డెన్ రూపను నిలదీసి, ఆందోళన చేపట్టారు. దీంతో వార్డెన్ ఆందోళన చేస్తున్న విద్యార్థినుల ఫొటోలు, వీడియోలు తీసి చీఫ్‌వార్డెన్ సత్యనారాయణగౌడ్‌కు పంపించారు. దీంతో విద్యార్థులు శుక్రవారం తరగతులను బహిష్కరించి ఆందోళనకు దిగారు. వార్డెన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసి కళాశాల ఆవరణలో వస్తువులను ధ్వంసం చేశారు. ప్రిన్సిపల్ పీవీఎస్ శ్రీనివాస్ విద్యార్థులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. వార్డెన్ ఫోన్ చూడగా ఎలాంటి అసభ్యకరమైన ఫొటోలు, వీడియోలు లేకపోవడంతో తిరిగి వారి ఫోన్ వారికి ఇచ్చి వార్డెన్‌ను పంపించారు. ఆందోళన ఎక్కువ కావడంతో పోలీసులు చేరుకొని వివాదాన్ని శాంతిపజేశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి ప్రద్మజారాణి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వ్యక్తిగత కార్యదర్శి సాధ్య సాయంత్రం కళాశాలకు చేరుకున్నారు. విద్యార్థినులు, కళాశాల యాజమాన్యంతో మాట్లాడారు. నివేదిక తయారు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరి వీడియోలు, ఫొటోలు తీయలేదని కళాశాల యాజమాన్యం తెలిపింది.

మేడేను జయప్రదం చేయాలి

కందుకూరు, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ కోరారు. శుక్రవారం కార్మికులతో కలిసి మండల కేంద్రంలో పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. కార్మిక దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పండుగగా నిర్వహించుకోవాలన్నారు. పెట్టుబడుదారులు, కార్పొరేట్ శక్తుల మీద కార్మికులు సాధించిన గొప్ప విజయం మేడే అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు చందు, నర్సింహ, నాయకులు భరత్, నరసింహ, యాదయ్య, మహిపాల్‌గౌడ్, శ్రీశైలం, అంజయ్య, శ్రీను, రాజు, గణేష్, జంగయ్య, గందు మహేందర్, కృష్ణ పాల్గొన్నారు.


ప్రాణం తీసిన సహజీవనం

» హత్య చేసి ఆపై తగులబెట్టిన ప్రియుడు


వెంకటమ్మ(ఫైల్)

ధారూరు, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): భార్య వదిలేయటంతో మరో మహిళతో సహజీవనం చేస్తున్న ప్రియుడు ఆమెను హత్యచేసి మృతదేహంపై పెట్రోల్ పోసి తగులబెట్టాడు. ఈ ఘటన మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ అనిత, స్థానికులు తెలిపిన ప్రకారం.. రాజాపూర్ గ్రామానికి చెందిన మేతరి బాబయ్యకు పరిగి మండలం చిట్యాల్ గ్రామానికి చెందిన అనంతతో 20ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి నలుగురు కూతుళ్లు. బాబయ్య మద్యానికి అలవాటుపడి అడ్డమీది మహిళా కూలీలతో వివాహేతర సంబంధం కొనసాగించేవాడు. దీంతో భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు జరిగేవి. భర్త బాబాయ్య వేధింపులు భరించలేక రెండేళ్ల కిందట ఇంటి నుంచి తల్లిగారింటికి వెళ్లి తిరిగి రాలేదు. ఈ క్రమంలో దోమ మండలం రాకొండ గ్రామానికి చెందిన మహిళా కూలీ బండి వెంకటమ్మ(47)తో బాబయ్య వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. రాజాపూర్‌లో రెండు నెలలుగా వీరిద్దరు సహజీవనం చేస్తున్నారు. శుక్రవారం రాత్రి ఇంట్లో వెంకటమ్మను చంపి మృతదేహాన్ని గొనె సంచిలో వేసుకొని గ్రామంలో పాడుబడిన ఇంట్లో పడేసి పెట్రోల్ పోసి తగులబెట్టాడు. దీనిని గ్రామస్తులు గుర్తించడంతో బాబయ్య అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ అనిత గ్రామానికి వెళ్లి మృతదేహన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. హత్యకు గల కారణాలు తెలియరాలేదని, మృతురాలి కుమారుడు నవీన్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాబయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పరారీలో ఉన్న బాబయ్య కోసం గాలిస్తున్నామని చెప్పారు.

కొనుగోలు చేసిన అసైన్డ్ భూమి స్వాధీనం



బోర్డు పాతుతున్న రెవెన్యూ అధికారులు

ధారూరు, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేసిన 4.08 ఎకరాల అసైన్డ్ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తహసీల్దార్ సాజిదాబేగం తెలిపిన ప్రకారం.. ధారూరుకు చెందిన చాకలి శంకరయ్యకు సర్వే నంబరు 197/4లో 2.04ఎకరాల అసైన్డ్ భూమి ఉంది. ఈ భూమిని ధారూరుకు చెందిన శెట్టి లిలితాదేవి చాలాకాలం క్రితం కొనుగోలు చేసి పట్టా మార్చిడి చేసుకుంది. ధారూరు గ్రామానికి చెందిన పత్తి ఎల్లయ్యకు సర్వే నంబరు 197/5లో 02.04 ఎకరాల అసైన్డ్ భూమి ఉంది. ఈ భూమిని అదే గ్రామానికి చెందిన ఎ.లక్ష్మి గతంలో కొనుగోలు చేసి పట్టా మార్పిడి చేసుకుంది. ఈ అసైన్డ్ భూములను కొనుగోలు చేయటంపై పత్తి ఎల్లయ్య భార్య అమృతమ్మ ఇచ్చిన ఫిర్యాదుపై రెవెన్యూ అధికారులు విచారణ జరిపి నోటీసులిచ్చారు. వారి సంజాయిషీ సంతృప్తికరంగా లేకపోవటం, నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూమిని కొనుగోలు చేసినట్లు నిర్ధారించి స్వాధీనం చేసుకున్నారు. ఆర్ఐ స్వప్న, అడిషనల్ ఆర్ఐ అంజలి, సర్వేయర్ శ్రీహరి రెవెన్యూ సిబ్బంది శుక్రవారం భూముల్లో ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డు పాతారు.

ఆంధ్రజ్యోతి విజేతకు బహుమతి అందజేత


కందుకూరులో కన్సొలేషన్ బహుమతిని అందజేస్తున్న టి.అశోక్

కందుకూరు, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రాలో విజేతకు ఆంధ్రజ్యోతి సర్క్యులేషన్ సీఈవో టి.అశోక్ శుక్రవారం మండల కేంద్రంలో బహుమతి అందజేశారు. రంగారెడ్డి జిల్లాలో సుమారు ఎనిమిది మంది పాఠకులు కన్సొలేషన్ బహుమతులు గెలుపొందినట్లు పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన గాదె అద్వైత్ బహుమతి గెలుపొందగా ఆయన తండ్రి గాదె రవీందర్‌కు అందజేశారు. పాఠకులకు సమగ్ర సమాచారం ఇవ్వడంతోపాటు ఇలాంటి బహుమతులు అందజేయడానికి ఆంధ్రజ్యోతి యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందన్నారు. బహుమతిని అందుకున్న రవీందర్ మాట్లాడుతూ 14 ఏళ్లుగా ఈ బహుమతికి కోసం పోటీ పడగా ఈ ఏడాది తమకు వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.

వీబీఐటీలో విద్యార్థినుల ఆందోళన

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): తమకు తెలియకుండా ఫొటోలు, వీడియోలు తీసి కళాశాల యాజమాన్యానికి పంపించారని శుక్రవారం విజ్ఞాన భారతి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు ఆందోళనకు దిగారు. రాత్రి హాస్టల్ భోజనంలో పురుగులు వచ్చాయని ఆరోపిస్తూ విద్యార్థులు గురువారం వార్డెన్ రూపను నిలదీసి, ఆందోళన చేపట్టారు. దీంతో వార్డెన్ ఆందోళన చేస్తున్న విద్యార్థినుల ఫొటోలు, వీడియోలు తీసి చీఫ్‌వార్డెన్ సత్యనారాయణగౌడ్‌కు పంపించారు. దీంతో విద్యార్థులు శుక్రవారం తరగతులను బహిష్కరించి ఆందోళనకు దిగారు. వార్డెన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసి కళాశాల ఆవరణలో వస్తువులను ధ్వంసం చేశారు. ప్రిన్సిపల్ పీవీఎస్ శ్రీనివాస్ విద్యార్థులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. వార్డెన్ ఫోన్ చూడగా ఎలాంటి అసభ్యకరమైన ఫొటోలు, వీడియోలు లేకపోవడంతో తిరిగి వారి ఫోన్ వారికి ఇచ్చి వార్డెన్‌ను పంపించారు. ఆందోళన ఎక్కువ కావడంతో పోలీసులు చేరుకొని వివాదాన్ని శాంతిపజేశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి ప్రద్మజారాణి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వ్యక్తిగత కార్యదర్శి సాధ్య సాయంత్రం కళాశాలకు చేరుకున్నారు. విద్యార్థినులు, కళాశాల యాజమాన్యంతో మాట్లాడారు. నివేదిక తయారు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరి వీడియోలు, ఫొటోలు తీయలేదని కళాశాల యాజమాన్యం తెలిపింది.

గ్రామాల్లో బీహార్ సర్పంచ్‌ల పర్యటన

మోమిన్‌పేట్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చీమలదరి గ్రామ అభివృద్ధిని బీహార్ రాష్ట్రానికి చెందిన సర్పంచ్‌లు శుక్రవారం పరిశీలించినట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. బీహార్ రాష్ట్రంలోని రాజేందర్‌నగర్‌లోని తెలంగాణ ఐఆర్‌డీలో శిక్షణ పొందుతున్న సర్పంచ్‌లు 30 మంది గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో సీసీ రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ తదితర వాటిని పరిశీలించి పరిపాలన గురించి అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గ్రామం అన్నీ విధాలుగా అభివృద్ధి జరగడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీవో యాదగిరి, పంచాయతీ కార్యదర్శి భరత్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేశవరంలో..

మూడుచింతలపల్లి: మండలంలోని కేశవరం గ్రామ పంచాయతీని శుక్రవారం బీహార్ రాష్ట్రానికి చెందిన 42 మంది సర్పంచ్‌ల బృందం సందర్శించింది. గ్రామ జరిగిన అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. వైకుంఠదామం, పల్లెప్రకృతి వనం, అంగన్‌వాడీ కేంద్రం, పీహెచ్‌సీలను సందర్శించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో కాంతమ్మ, డీపీవో సాంబశివరావు, ఎంపీడీవో గీతారెడ్డి, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలతోనే బీఆర్ఎస్‌లోకి..

» మాజీ మంత్రి సబితారెడ్డి

చేవెళ్ల ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలతోనే ఆ పార్టీ నేతలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మాజీ మంత్రి సబితారెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో 25 మంది కాంగ్రెస్ నాయకులు ఆమె సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం ప్రజలకు పాలన అందించడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరూ మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు ప్రభాకర్, చేవెళ్ల నియోకజవర్గం యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

కోర్టు నిర్మాణానికి భూమి కేటాయించండి


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న యాదిలాల్

ఆమనగల్లు, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు అనువైన 5 ఎకరాల స్థలాన్ని కేటాయించి భవనాలను నిర్మించాలని కలెక్టర్ నారాయణ రెడ్డిని బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు కోరారు. ఈమేరకు శుక్రవారం ఆమనగల్లు పట్టణానికి వచ్చిన కలెక్టర్‌కు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి స్థలాలను పరిశీలిస్తామని తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుడ్డు అంజనేయులు, గణేశ్, శేఖర్, సర్దార్, శిరీష్, బీక్యనాయక్, వస్పుల మల్లేశ్, తదితరులున్నారు. కాగా, తొలిసారిగా మండల కేంద్రానికి వచ్చిన కలెక్టర్‌ను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గీతా నర్సింహ, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కేశవులు సత్కరించి అభినందించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ, మండల అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్‌ను కోరారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జగన్, తాళ్ల రవీందర్, నారాయణ, శ్రీశైలం, మిట్టపల్లి అంజయ్య, వస్పుల శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కర్ణకుమార్‌ను శుక్రవారం ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో కర్ణకుమార్‌ను పూల మాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆమనగల్లులో సీనియర్ కోర్టు ఏర్పాటు, కోర్టు భవనాలకు స్థల సేకరణ, జిల్లా కోర్టును రంగారెడ్డి కోర్టుకు అనుసంధానించాలని డాక్యుమెంట్ల వినతి పత్రం అందించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. సహాయ కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి కొప్పు కృష్ణ, న్యాయవాదులు గణేశ్, ఆంజనేయులు, శిరీష, బిక్యానాయక్ ఉన్నారు.

'భూ భారతి'పై నేడు అవగాహన సదస్సు

కొత్తూర్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): భూ భారతి చట్టంపై అవగాహన నేడు(శనివారం) సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రవీందర్‌రెడ్డి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టంపై సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశపు హాల్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే శంకర్, కలెక్టర్ నారాయణరెడ్డి, జేసీ ప్రతిమాసింగ్, ఆర్డీవో సరిత, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచనరెడ్డి, వైస్‌చైర్మన్ బాబర్‌అలీఖాన్, మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

మట్టిరోడ్డుతో నరకయాతన

- బీటీ వేయకుండా వదిలేసిన వైనం
- పట్టించుకోని పాలకులు, అధికారులు

కేశంపేట, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ఆ రోడ్డు రెండు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో విస్తరించి ఉంది. రెండు ప్రాంతాలను కలుపుతూ వేసిన మట్టి రోడ్డును పట్టించుకునే వారే లేకపోవడంతో అభివృద్ధికి నోచుకోవడం లేదు. వివరాల్లోకి వెళితే.. నిర్దవెల్లి-తలకొండపల్లి రోడ్డు షాద్‌నగర్, కల్వకుర్తి నియోజకవర్గాల శివారులో ఉంది. నిర్దవెల్లి నుంచి శ్యామ్‌రావు తండా, నానుతండా మీదుగా తలకొండపల్లికి దాదాపు 8 కిలోమీటర్లు ఉంటుంది. ఇందులో 2019లో నిర్దవెల్లి నుంచి శ్యామ్‌రావు తండా వరకు రూ.కోటీ 44లక్షలతో 3 కిలోమీటర్ల బీటీ రోడ్డు వేశారు. మిగతా 5 కిలోమీటర్లు మట్టి రోడ్డు ఉంది. అది గుంతలతో ఉండడంతో ఆర్టీసీ బస్సులు ఈ మార్గంలో నడపడం లేదని గ్రామస్తులు తెలిపారు. వర్షకాలంలో మట్టి రోడ్డు కాస్తా


నిర్దవెల్లి-తలకొండపల్లి మట్టి రోడ్డు

బురదమయంగా మారి కనీసం మోటర్ సైకిళ్లు వెళ్లలేని పరిస్థితి నెలకుంటోందని గ్రామస్తులు చెబుతున్నారు. తలకొండపల్లికి వెళ్లాలంటే రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న లేమామిడి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు అసెంబ్లీ నియోజకవర్గాల శివారులో ఉండడంతో షాద్‌నగర్, కల్వకుర్తి ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణరెడ్డి ఉండడంతో రోడ్డు అభివృద్ధిపై ఆయా గ్రామాల ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. రోడ్డు అభివృద్ధి చెందితే, పంటలను నేరుగా తలకొండపల్లి మీదుగా ఆమనగల్లు మార్కెట్‌కు తరలించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

మట్టిరోడ్డుపై బీటీ వేయాలి



నిర్దవెల్లి-తలకొండపల్లి రోడ్డును బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయాలి. గతంలో 3 కిలోమీటర్లు బీటీ రోడ్డు వేసి వదిలేశారు. రెండు నియోజకవర్గల శివారులో ఉండడంతో ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి మిగిలిపోయిన రోడ్డును బీటీగా అభివృద్ధి చేయాలి.

- చెదురువెల్లి భాస్కర్‌గౌడ్, షాద్‌నగర్ ఏఎంసీ డైరెక్టర్

బైక్‌లు నడపలేకపోతున్నాం



నిర్దవెల్లి నుంచి శ్యామ్ రావు తండా వరకు రోడ్డు బాగానే ఉంది. అక్కడి నుంచి తలకొండపల్లికి చేరుకోవాలంటే 5 కిలోమీటర్ల వెళ్లాలి. వర్షాకాలంలో మట్టి రోడ్డు బురదమయం అవుతోంది. బైక్‌లు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని రోడ్డును అభివృద్ధి చేయాలి.

- ఖాజాపాషా, నిర్దవెల్లి గ్రామం

ఘనంగా మైసమ్మ బోనాలు

చౌదరిగూడ/కడ్తాల్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): కొందుర్గు మండల పరిధిలోని బైరంపల్లిలో మైసమ్మ దేవత, బొడ్రాయికి గ్రామస్తులు బోనమెత్తారు. మైసమ్మ, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన చేసి శుక్రవారం నాటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఎడ్లబండ్లతో ఊరేగింపు, అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంజనేయులు, రామయ్య, సిద్ధు, మల్లేష్, శ్రీకాంత్, నర్సింహులు, శంకర్, చిన్నయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు. కాగా, సన్మార్గంతో దైవానుగ్రహం లభిస్తుందని పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతా నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. కడ్తాల మండలం మైసిగండి గ్రామంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు జటావత్ జవహర్


కొందుర్గు మండలం బైరంపల్లిలో బోనాలతో తరలిన మహిళలు

లాల్ నాయక్ ప్రేమ దంపతుల ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు, పూజలు నిర్వహించగా వారు పూజలు చేశారు.

క్రైం కార్నర్

బిల్డింగ్‌పై నుంచి పడి యువకుడు మృతి

శంకర్‌పల్లి, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుంచి పడి ఓ యువకుడు మృతిచెందాడు. మోకిల ఎస్సై కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిషాకు చెందిన కాస మదకామి(23) కొన్నాళ్ల నుంచి మోకిలలోని కేఎమ్ఎల్ కన్‌స్ట్రక్షన్‌కు సంబంధించిన బిల్డింగ్‌లో వెల్డింగ్ పనిచేస్తున్నాడు. ఈక్రమంలో గురువారం ఉదయం 11:30 గంటలకు బిల్డింగ్‌లోని 8వ అంతస్తులో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. తలకు బలమైన గాయాలు కావడంతో తోటి కూలీలు శంకర్‌పల్లిలోని స్వరాజ్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. అతనికి భార్య, ఓ బాబు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వృద్ధుడి అదృశ్యం


తుల్సా నాయక్(ఫైల్)

యాచారం, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రగొల్లతండాకు చెందిన తుల్సానాయక్(60) అదృశ్యమయ్యాడు. ఎర్రగొల్ల తండాకు చెందిన ఆయన మూడు రోజుల క్రితం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లాడు. మూడు రోజులుగా బంధువులు, ఇతర ప్రాంతాల్లో వెతికినా జాడ తెలియరాలేదని కుటుంబికులు శుక్రవారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

ప్రధానిపై దుర్భాషలాడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

చేవెళ్ల, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీపై దుర్భాషలాడిన వ్యక్తిపై చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీజేపీ చేవెళ్ల మండలాధ్యక్షుడు అనంతరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో సీఐ భూపాల్ శ్రీధర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా పూడూర్ మండల పరిధిలోని మేడిపల్లి కలాన్ గ్రామానికి చెందిన పత్తి మల్లేష్ ఈనెల 24న తన ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పహల్గాం దాడి ప్రధాని నరేంద్రమోదీ చేయించాడంటూ తనకు ఇష్టమొచ్చినట్లు బూతులు తిడుతూ పోస్టులు పెట్టాడు. ఈమేరకు అతడిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కృష్ణగౌడ్, సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్‌గుప్తా, దేవుని శర్వలింగం, అతెల్ల శ్రీనివాస్, జయసింహారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మధుకర్‌రెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు.

అడ్మిషన్ల వేటలో కార్పొ'రేట్'

(5వ పేజీ తరువాయి)

ఫీజులు పెరుగుతాయంటూ తల్లిదండ్రులను, విద్యార్థులను కాలేజీ యాజమాన్యాలు పరుగులు పెట్టిస్తున్నాయి. ఆలస్యంగా వచ్చిన వారి నుంచి భారీగా ఫీజులు దండుకుంటున్నాయి. మంచి కాలేజీల్లో సీట్లు దొరకవేమోనన్న ఆందోళనలో తల్లిదండ్రులు కాలేజీలు చెప్పిన మొత్తం చెల్లించి సీట్లు బుక్ చేసుకుంటున్నారు. ముందస్తు అడ్మిషన్ పేరిట రూ. 10,500 వసూలు చేస్తున్నారు. హాస్టల్ వసతికి భారీగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో గ్రూపులో నిబంధనలకు విరుద్ధంగా 60 మందికి పైగా విద్యార్థులను కూర్చొబెట్టి బోధన చేస్తున్నారు.

అప్పుడే ఆన్‌లైన్ తరగతులు

విద్యా సంవత్సరం ప్రారంభం తర్వాతనే తరగతులను ప్రారంభించాలని ప్రభుత్వం చెబుతున్నా కొన్ని కార్పొరేట్ కళాశాలలు అప్పుడే ఆన్‌లైన్ తరగతులు ప్రారంభించాయి. తరగతులు మొదలయ్యాయని, విద్యార్థులు నష్టపోకుండా వెంటనే అడ్మిషన్లు తీసుకోవాలని ప్రచారం చేస్తూ ఫీజులు రాబడుతున్నాయి. అపార్టుమెంట్లలో కాలేజీల నిర్వహణ సాగుతున్నా విద్యాశాఖ అధికారులు దృష్టి సారించిన దాఖలాలు లేవు. షెడ్యూల్ ప్రకటనకు ముందుగానే అడ్మిషన్లు ఇస్తున్నా కాలేజీలపై చర్యలు తీసుకోవడంలో ఇంటర్ బోర్డు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కార్పొరేట్ కాలేజీలు సాగిస్తున్న ఈ దందాను ఎలాగైనా అరికట్టాలని ఇంటర్ బోర్డు అధికారులను విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. వాస్తవానికి పదో తరగతి పరీక్షలు ముగిసి, ఫలితాలు వెల్లడించిన తర్వాతే ఇంటర్ బోర్డు ప్రవేశాల నోటిఫికేషన్ జారీ చేస్తుంది. అప్పుడే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తారు. కానీ కార్పొరేట్ కాలేజీలు ముందస్తుగానే ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేసుకుంటున్నాయి. ఇలా చేయడం నిబంధనలకు విరుద్ధం. కానీ.. ఇంటర్ విద్య అధికారుల పర్యవేక్షణ లోపం.. కాలేజీలను అదుపుచేసే పరిస్థితి లేకపోవడంతో అడ్మిషన్ల దోపిడీ దందా కొనసాగుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

అనుమతి లేకున్నా..

ఇంటర్ ప్రవేశాలపై కళాశాలల యాజమాన్యాలు మాయాజాలం ప్రదర్శిస్తున్నాయి. అఫిలియేషన్ (అనుమతి) లేకున్నా తమ కళాశాలలో చేరాలంటూ విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయి. విద్యార్థి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు లేకుండానే అడ్మిషన్లు చేపడుతున్నారు. గుర్తింపు పొందాలంటే ఆట స్థలం, అగ్నిమాపక అనుమతులు, కాలుష్యం భవన పటిష్టత, ట్రాఫిక్ తదితర ధ్రువీకరణ పత్రాలు అవసరం. బోధకులు, సిబ్బంది, వివరాలన్నీ ఉంటేనే అనుబంధ గుర్తింపు లభిస్తాయి కళాశాలల్లో అన్ని సౌకర్యాలుంటేనే అనుమతులు ఇస్తారు. ఒక చోట బోధన చేస్తున్న అధ్యాపకులు, మరో చోట పనిచేయడానికి అవకాశం ఉండదు. అనుమతులు పొందిన వారే కళాశాలలు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ చాలా కాలేజీలు పర్మిషన్లు లేకుండా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

ఫీజులు తడిసి మోపెడు..

కార్పొరేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాలు గ్రూపులను బట్టి ఫీజులు నిర్ణయిస్తున్నాయి. ఏసీ, సెమీ ఏసీల పేరిట ఒక్కో విద్యార్థి నుంచి ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రవేశాలు పొందిన విద్యార్థుల నుంచి రూ.3 లక్షలపైన వసూలు చేస్తున్నారు. ఐఐటీ, మెయిన్స్, జేఈఈ, నీట్ కోచింగ్‌కు సెపరేట్‌గా డబ్బులు తీసుకుంటున్నారు. ఒక్కో విద్యార్థి వద్ద రూ.2.30 లక్షల నుంచి రూ.2.60 లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. అదనంగా రూ.26 వేలు వరకు దోబీ, ఇతరత్రా అవసరాల పేరిట దండుకుంటున్నారు. ఇకపోతే నాన్ ఏసీకి రూ.1.90 లక్షల నుంచి రూ.2లక్షల వరకు ఉన్నాయి. అయితే, ఇంతగా ఫీజులు చెల్లిస్తున్నా.. విశాలమైన స్థలం లేకపోగా అపార్ట్‌మెంట్లలోని ఇరుకు గదుల్లోనే తరగతులు కొనసాగిస్తున్నారు.

ఉగ్రదాడిపై నిరసనలు

- పహల్గాం ఘటనపై ముస్లిం మైనారిటీలు, పలు పార్టీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు
- పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు



షాద్‌నగర్‌లో మైనార్టీల నిరసన ర్యాలీ

షాద్‌నగర్ అర్బన్/చౌదరిగూడ/కొత్తూర్/ఇబ్రహీంపట్నం/ఆమనగల్లు/తలకొండపల్లి/కడ్తాల్/శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో ముస్లిం మైనార్టీలు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పటేల్‌రోడ్డులోని జామియా మసీదు నుంచి ప్రారంభమైన ర్యాలీ మొయిన్‌రోడ్డు, చౌరస్తా మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని ఇచ్చారు. పార్టీలకతీతంగా ముస్లింలు ర్యాలీలో పాల్గొన్ని తీవ్రవాదాన్ని ఖండించారు. ఉగ్రదాడికి పాల్పడి అమాయకులైన పర్యాటకులను కాల్చిచంపిన తీవ్రవాదులను ఏమాత్రం క్షమించకుండా, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పట్టణానికి చెందిన సయ్యద్ మునవర్‌అలీ, బాబర్‌ఖాన్, సయ్యద్ ఇబ్రహీం, జమ్రుద్‌ఖాన్, అబ్దుల్ రబ్‌జామీ, ఆసద్, సర్వర్‌పాషా, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద, కేశంపేట మండల కేంద్రంతో పాటు సంగెంలో ముస్లింలు ఉగ్రదాడిని నిరశిస్తూ శాంతి ర్యాలీలు నిర్వహించారు. జిల్లేడ్ చౌదరిగూడ


ఇబ్రహీంపట్నం : ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

మండలం వీరన్నపేట్‌లో ముస్లింలు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం నమాజ్ చేసే సమయంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మ శాంతించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొత్తూర్ మండలం ఇన్ముల్‌నర్వలో మైనార్టీల ఆధ్వర్యంలో పాకిస్థాన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు నమాజ్‌లో నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని నిరసన తెలిపారు. ఇబ్రహీంపట్నంలో ముస్లింలు మృతులకు నివాళులర్పించి శాంతి ర్యాలీ నిర్వహించారు. నమాజ్ పూర్తి చేసుకుని వందలాదిగా ముస్లింలు ఇక్కడ చౌరస్తాకు చేరుకుని హిందుస్థాన్ హమారా.. ఖబర్దార్ పాకిస్థాన్ అంటూ నినాదాలు చేశారు. ర్యాలీ తహసీల్దారు కార్యాలయం, పాత బస్టాండు, మంచాల రోడు, సాగర్ రహదారి బస్టాండు మీదుగా తిరిగి చౌరస్తాకు చేరుకుంది. ఆమనగల్లు పట్టణంలో ముస్లిం మైనార్టీలు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ చేపట్టారు. అనంతరం దాడిలో మృతి చెందిన వారికి సంతాపం ప్రకటించారు. హిందుస్థాన్ జిందాబాద్.. పాకిస్థాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. జామా మజీద్ అధ్యక్షుడు మహ్మద్ మాసూమ్, నాయకులు అబ్దుల్ ఖలీల్, సయ్యద్ ఖలీల్, జహంగీర్, నయూమ్, జబ్బార్, రహిమ్, తదితరులు పాల్గొన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి చేపట్టారు. స్థానిక బస్టాండ్ కూడలిలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు రవిగౌడ్, జిల్లా నాయకుడు బక్కి కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు శేఖర్‌రెడ్డి, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ అనిల్, నాయకులు పాల్గొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీ నాయకులు నిరసన చేపట్టారు. మజీద్‌లో ప్రార్థనల అనంతరం ర్యాలీ నిర్వహించారు. మైమద్ జానీ, జహంగీర్‌అలీ, ఆసిఫ్ అలీ, లాయక్‌అలీ, ఈర్షద్, జహంగీర్‌బాబా, ఖాజమైనోద్దిన్, తదితరులున్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహం వద్ద మృతులకు నివాళులర్పించారు. కాంగ్రెస్ మండ లాధ్యక్షుడు బిచ్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీనివాస్‌గౌడ్, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, యాట నర్సింహ, గూడూరు భాస్కర్‌రెడ్డి, బిక్యానాయక్, చేగూరు వెంకటేశ్, తదితరులున్నారు. శంషాబాద్ మున్సిపల్ పరిధి తొండుపల్లిలో స్థానికులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నేత కొండ పరమేష్‌గౌడ్, పారేపల్లి శ్రీనివాగౌడ్ ఆధ్వర్యంలో తొండుపల్లిలోని పురాతన గ్రామపంచాయతీ భవనం నుంచి హనుమాన్ ఆలయం వరకు వందలాది మందితో ర్యాలీ నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


కొత్తూర్ : ఇన్ముల్‌నర్వలో పాకిస్థాన్ దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహిస్తున్న మైనార్టీలు


చౌదరిగూడ: వీరన్నపేట్‌లో నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లింలు


శంషాబాద్ రూరల్ : తొండుపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



కడ్తాలలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

షాబాద్/కేశంపేట/యాచారం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంచుకొని, మలేరియాను తరిమేద్దమని చందన్‌వెల్లి వైద్యాధికారి డాక్టర్ ప్రణీత్ అన్నారు. ప్రపంచ మలేరియా దినం సందర్భంగా చందన్‌వెల్లి పీహెచ్‌సీ వద్ద అవగాహన సదస్సు నిర్వహించి, ర్యాలీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకొని మలేరియా రాకుండా చూడాలన్నారు. దోమతెరలను వాడాలని, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. చికిత్స కన్నా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీహెచ్‌వో సుందర్‌నాయక్, వైద్యసిబ్బంది ఏఎన్ఎంలు



కేశంపేట : ర్యాలీలో పీహెచ్‌సీ సిబ్బంది, ఆశాలు

పాల్గొన్నారు. మలేరియా నియంత్రణ ప్రతీఒక్కరి బాధ్యత అని కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిఖిత అన్నారు. ప్రపంచ మలేరియా దినం సందర్భంగా మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఫార్మసిస్ట్ లావణ్య, ఎంపీహెచ్ఈవో నర్సింహారెడ్డి, టెక్నీషియన్ వెంకటముని, ఏఎన్ఎంలు, ఆశాలున్నారు. మలేరియా వ్యాధి నిర్మూలనకు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని యాచారం మండల వైద్యాధికారి రాజ్యలక్ష్మి అన్నారు. ప్రభుత్వాసుపత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించడంతో పాటు మలేరియా వ్యాధి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.


షాబాద్ : ర్యాలీలో వైద్యసిబ్బంది

ఈదురు గాలికి విరిగి.. మరమ్మతుకు నోచక..



ఈ ఫొటోలో కనిపిస్తున్న కేశంపేట మండలం అల్వాలలోని రైతువేదిక ప్రధాన ద్వారం డోరు ఇటీవల ఈదురు గాలులకు విరిగిపోయింది. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్‌కు సంబంధించిన సామగ్రి, ఫర్నీచర్, కుర్చీలు ఉన్నాయి. ఎవరైనా వాటిని దొంగిలిస్తే బాధ్యత ఎవరిదని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ విషయమై ఇన్‌చార్జి ఎంఏవో శోభారాణిని అడిగితే డోరు విరిగిపోయిన విషయం తెలియగానే ఏడీఏ రాజారత్నంతో కలిసి పరిశీలించి జిల్లా వ్యవసాయాధికారి దృష్టికి సమస్యను తీసుకెళ్లామని, ప్రధాన ద్వారం బంద్ చేసి, మరో మార్గం ద్వారా రైతులకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. త్వరలో రిపేరు చేయిస్తామన్నారు.

- కేశంపేట, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి)

సంక్షిప్తంగా..

చౌదరిగూడ : భారతి చట్టం కింద చేపట్టనున్న కార్యక్రమంలో భాగంగా రికార్డులను పరిశీలిస్తున్నారు. శుక్రవారం కొందుర్గు మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఎస్ఆర్‌ను శుక్రవారం అధికారులు పరిశీలించారు. కొందుర్గు మండల పరిధిలోని 20 రెవెన్యూ గ్రామాలోని 97 సర్వేనంబర్లు, మొత్తం భూమి విస్తీర్ణం 244.07 గుంటల భూమి ఆర్ఎస్ఆర్ రిజిస్టర్ మేరకు అధికంగా ఉన్నట్లు తేలిందని తహసీల్దార్ రమేష్‌కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

ఆమనగల్లు : మాజీ మంత్రి కేటీఆర్‌ను మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ వెంకటేశ్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున జనం తరలి వచ్చేలా చూడాలని ఆదేశించినట్లు వారు పేర్కొన్నారు.

చౌదరిగూడ/ఆమనగల్లు : కొందుర్గు మండలం టేకులపల్లిలో అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటి సభ్యులు లబ్ధిదారుల ఎంపిక చేపట్టారు. వ్యవసాయాధికారి సురేష్‌రెడ్డి, కార్యదర్శి మల్లేష్, నుస్రత్ బేగం, పహిల్వాన్ గ్రామస్థులు పాల్గొన్నారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండాలో స్పెషలాఫీసర్ తిరుపతి పర్యటించారు.కార్యదర్శి వెంకటయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో ఉన్న లబ్దిదారుల ఇళ్లను పరిశీలించారు.

నాణ్యమైన సామగ్రి అందించాలి


కుమ్మరి రవిని సన్మానిస్తున్న ఎండీ తస్వర్ అలీ


మొయినాబాద్ రూరల్, ఏప్రిల్25(ఆంధ్రజ్యోతి): భవన, ఇతర నిర్మాణాలకు సంబంధించి కస్టమరర్లకు నాణ్యమైన సామగ్రిని అందించినప్పుడే మార్కెటింగ్ వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని ఏసీసీ, అల్ట్రాటెక్, ప్రియా, ప్రముఖ సిమెంట్ డిస్ట్రిబ్యూటర్లు ఎండీ తస్వర్ అలీ, ఎండీ రియాజ్ అలీ, కంపెనీ ప్రతినిధి మధుకర్ బాబులు అన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు వార్డు పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన కుమ్మరి రవి ఏర్పాటు చేసిన న్యూ నందిని స్టీల్-సిమెంట్ ట్రేడర్స్‌ను వారు శుక్రవారం సాయంత్రం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నగర శివారు ప్రాంతం రోజురోజుకూ అభివృద్ధి చెందుతోందని, అందుకు తగ్గట్టు నిర్మాణాలు కూడా జరుగుతున్నాయని.. నాణ్యమైన సామగ్రిని అందిస్తే వ్యాపారం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. నిర్వాహకుడు కుమ్మరి రవి కుమార్, నాయకులు కంజర్ల ప్రకాష్, ఆంద్ర్యూ, రవియాదవ్, గున్నాల గోపాల్‌రెడ్డి, మల్లేష్ యాదవ్, మహేందర్ యాదవ్, అశోక్ యాదవ్, షాబాద్ శ్యాంరావు, బాబురావు, హిమాయత్ నగర్, చిలుకూరు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నంలో శ్రీ విద్యాంజలి జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించడంతో టాపర్లను కళాశాల యాజమాన్యం శుక్రవారం ఘనంగా సన్మానించింది. 14 ఏళ్లుగా తమ సంస్థలో విద్యనభ్యసించిన విద్యార్థులెందరో వివిధ రంగాల్లో ఉద్యోగాల్లో స్థిరపడి ఓ స్థానంలో ఉన్నారని కళాశాల ప్రిన్సిపాల్ అనిత ఈ సందర్భంగా తెలిపారు. అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను సామరస్యంగా జరుపుకోవాలి


ఎమ్మెల్యే శంకర్‌ను ఆహ్వానిస్తున్న సభ్యులు

కేశంపేట, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): గ్రామదేవాతలను కొలుచుకునే ఉత్సవాలను సామరస్యంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. కేశంపేట మండల కేంద్రంలో మే 15,16వ తేదీల్లో ఆరెకటికల కుల దేవత ఈరనాగమ్మ కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రిక అందించి ఉత్సవాలకు ఆహ్వానించారు. అలాగే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాబయ్యను కల్యాణానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఆరెకటికల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివాజీ, నాగేశ్వర్, మహేష్, నరేష్, చిన్న, నరేష్ తదితరులు ఉన్నారు.